***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 22 నవంబర్, 2019.**

## ప్రత్యేకహోదా సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీల అమలు, ప్రత్యేకహోదా సాధనకోసం ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులందరూ ఐక్యంగా ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాలని 10 వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

మోడీ ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ లోటు భర్తీ, రాజధాని నిర్మాణం, పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, కేంద్రీయ విద్యా సంస్థల ఏర్పాటు వంటి వాటికి అరకొర నిధులు విదిల్చింది. విశాఖ రైల్వే జోన్ ఇచ్చి, డివిజన్ ఇవ్వలేదు. కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయపట్నం పోర్టుల నిర్మాణం లాభదాయకం కాదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ పార్లమెంటులోనే చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా అంశం ముగిసిన అధ్యాయమని కేంద్ర మంత్రులు, బిజెపి నేతలు మాట్లాడడం దుర్మార్గం. గత పార్లమెంటు సమావేశాల్లో సభ్యులు వేసిన ప్రశ్నకు సమాధానంగా 'కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక హోదా ఇచ్చే ఆలోచన లేదని' సాక్షాత్తూ ప్రధాని నరేంద్రమోడీ చెప్పడం ఆయన ద్వంద్వవైఖరికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా అన్యాయం చేసింది. ఈ నేపథ్యంలో ఏపీకి విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా సాధన కోసం పార్లమెంటులో ఒకరోజు ప్రత్యేక సెషన్ జరపాలని కేంద్రాన్ని రాష్ట్ర ఎంపీలు డిమాండ్ చేయాలి.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా రాష్ట్ర అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకహోదా మరియు విభజన హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రత్యేకహోదా, విభజన హామీల సాధనకై రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలు, అన్ని సంస్థలతో తక్షణం అఖిలపక్ష సమావేశం జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని పక్షాలను కలుపుకొని రాష్ట్రాభివృద్ధికై కేంద్రంపై ఉద్యమించి సాధించాల్సిందిగా కోరుతున్నాం.

| | | |
|---|---|---|
| **(కె. రామకృష్ణ)**<br>సిపిఐ | **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |